# ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్

వికారాబాద్, డిసెంబర్ 21 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా నిరంతరం కృషి చేయాలని ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి శంకర్ అన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి అన్ని సబ్జెక్టుల్లో సిలబస్ పూర్తి కావడంతో.. స్టడీ అవర్స్‌ను విద్యార్థులకు ఉపయోగపడేలా నిర్వహించాలన్నారు. చురుకైన విద్యార్థులను గుర్తించి ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. తరచూ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. షెడ్యూల్ ప్రకారమే అన్ని పరీక్షలు నిర్వహించాలన్నారు. అలాగే 2023 ప రీక్షా ఫలితాలను సమీక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ చెన్నయ్య, శోభారాణి, నర్సింహ రెడ్డి, సురేశ్వరస్వామి, కుమార స్వామి, నర్సింహులు, మంజుల తదితరులుపాల్గొన్నారు.

## యోగా పోటీల్లో హరణి ప్రతిభ

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 21: ఒడిశాలో మహాశక్తి గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ట్రెడిషనల్ యోగాసన్ చాంపియన్ షిప్‌లో పెద్దఅంబర్‌పేటకు చెందిన పసుల హరణి ప్రతిభ చాటింది. 12–15 సంవత్సరాల విభాగంలో పాల్గొని తన ఆసనాలతో అందరినీ ఆకట్టుకున్నది. చాంపియన్ షిప్‌లో ఆరో స్థానంలో నిలిచి శభాష్ అనిపించుకున్నది.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

మొయినాబాద్, డిసెంబర్ 21: బాక్సింగ్ పోటీల్లో బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించి చిలుకూరులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యార్థులు జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. వరంగల్ జిల్లాలోని తొర్రూర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ చాంపియన్‌షిప్–2023 పోటీలు జరిగాయి. బాక్సింగ్ పోటీలో కె భరత్ 42, పి చిరంజీవి 56 కిలోల విభాగంలో బంగారు పతకాన్ని సాధించారు. ఎస్ సువాసన్ 40 కిలోల, ఎన్ రాకేశ్ 52 కిలోల, ఎస్ విష్ణువర్ధన్ 62 కిలోల విభాగంలో వెండి పతకం, కె విఘ్నేష్ 46 కిలోలు, పి రిషికపూర్ 44 కిలోలు, పి సాయి సిద్ధార్థ 50 కిలోల విభాగంలో కాంస్య పతకాన్ని సాధించారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు మహారాష్ట్రలోని అకోలాలో ఈ నెల 24 నుంచి 29వ తేదీ వరకు 67వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ శౌరిరాజు, పీడీ ఆదిబాబు, పీఈటీ, బాక్సింగ్ కోచ్ హెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా శ్రీమతి మోడ్పు యాదమ్మ D/o అచ్చయ్య, గ్రా॥ కొందుర్గు, మం॥ కొందుర్గు, జి॥ మహబూబ్‌నగర్, వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున దయచేసి ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 7 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

**ఆస్తి వివరాలు:** గ్రా॥ కొందుర్గు, మం॥ కొందుర్గు, జిల్లా॥ రంగారెడ్డి పరిధిలో గల సర్వే నెం. 227/1, 145 చ॥గ॥ ప్లాటు కలదు. **హద్దులు: ఉత్తరం:** ప్లాటు నెం 5, **దక్షిణము:** ప్లాటు నెం 7, **తూర్పు:** ఇతరుల ప్లాటు, **పడమర:** రోడ్డు.

**రాజశేఖర్,** అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ,
షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా.
తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

**PUBLIC CAUTION NOTICE**

The General Public is hereby informed that my client is intending to purchase the below mentioned schedule of property from its owner Manchirewula Sri Ramulu

If anybody is having any objection, claim, interest, dispute for the above intended sale transaction, he/she/they may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/details of dispute/s within Seven (7) days from the date of this publication, failing which, my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained.

**SCHEDULE OF PROPERTY**

All that of agricultural land admeasuring to an extent of Ac1.13gts in Sy no 178/e1/1a/1/1, in Chilkoor Village, Moinabad mandal, Ranga Reddy Dist, Telangana State bounded by : North: land of K.V. Satyanarayana & others, South : Road, East: Land of Y.Prathap Reddy, West: Land of Vijay Kumar.

Sd/- **ROSHAN DARA,** Advocate
FLAT NO-B-401, AGR CASTLE, ROAD NO-4, GREENLANDS LAYOUT, MANCHIREVULA VILLAGE, GANDIPET MANDAL, RANGA REDDY DIST 500-075, **MOBILE: 7658935550**
**Email dara.roshan@gmail.com**

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పూడూరు, డిసెంబర్ 21 : డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి బోల్తాపడిన లారీ బైక్‌ను ఢీ కొనడంతో ఓ ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గిరి తెలిపిన వివరాలు.. కండ్లపల్లి గ్రామానికి చెందిన కృష్ణగౌడ్ (30) మన్నెగూడ వైపు తన బైక్‌పై వెళ్తుండగా లారీ బోల్తాపడి ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బోల్తా పడిన్న లారీ వెనుక వస్తున్న మరో ఆటో డ్రైవర్ కంగారు పడి రోడ్డు పక్కలోని పొదల్లోకి వెళ్లగా అందులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతి చెందిన జి.కృష్ణగౌడ్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలంలోని అలూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నాడు. ఆయనకు భార్య, మూడేండ్ల కుమారుడు ఉన్నారు. హైదరాబాద్–బీజాపూర్ హైవే రోడ్డు పై లారీ బోల్తా పడడంతో సుమారుగా గంట పాటు భారీగా ట్రాఫిక్ జాం అయింది. పోలీసులు రోడ్డుపై నుంచి లారీని తొలగించిన అనంతరం రాకపోకలు కొనసాగాయి. మృతి చెందిన వ్యక్తిని వికారాబాద్ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# వివాహిత అదృశ్యం



పోలే రమ్య (ఫైల్)

కడ్తాల్, డిసెంబర్ 21: కుటుంబంలో జరిగిన గొడవలు మనస్సులో ఉంచుకున్న వివాహిత అదృశ్యమైన ఘటన కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన ఎస్ఐ హరిశంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని చరికొండ గ్రామానికి చెందిన పోలే రమ్య, మహేశ్ వివాహం పదేండ్ల క్రితం జరిగింది. వీరికి ఒక పాప, బాబు ఉన్నారు. గతంలో కుటుంబంలో జరిగిన గొడవలను మనస్సులో ఉంచుకున్న రమ్య, గత నెల 28న ఉదయం ఎవరికి చెప్పకుండా పిల్లలను వదిలేసి ఇంటి నుంచి బయటకి వెళ్లిపోయింది. ఇంట్లో భార్య కనిపించకపోవడంతో భర్త మహేశ్ ఆందోళన చెంది, ఆమె కోసం చుట్టు పక్కల ఇండ్లతోపాటు సమీప గ్రామాల్లోని బంధువుల ఇండ్లల్లోఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. గురువారం మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తాం



సమస్యలను తెలుసుకుంటున్న డీఈ శివశంకర్

శంకర్‌పల్లి, డిసెంబర్ 21: గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని ఇబ్రహీంబాగ్ ట్రాన్స్ కో డీఈ శివశంకర్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని ఏర్పుగూడ గ్రామంలో పర్యటించి విద్యుత్ వినియోగదారులతో మాట్లాడారు. గ్రామంలో 3 విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో ఉన్నాయని, కొన్ని స్తంభాలు వంగిపోయాయని, పొలాల్లో విద్యుత్ తీగలు వేలాడుతున్నాయని రైతులు తెలిపారు. గ్రామానికి అవసరమైన స్తంభాలను త్వరగా మంజూరు చేయాలని డీఈని సర్పంచ్ శ్రీకాంత్ కోరారు. కార్యక్రమంలో ఏఈ ప్రదీప్, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ పంపు నిర్మాణానికి స్థల పరిశీలన



కందనెల్లి గ్రామ శివారులో స్థలాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

పెద్దేముల్, డిసెంబర్ 21 : ఇండియన్ ఆయిల్ కంపెనీ ద్వారా మంజూరైన నూతన పెట్రోల్ పంపు నిర్మాణానికి అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ గురువారం తాండూరు ఆర్డీవో శ్రీనివాస్ రావు, తహసీల్దార్ కిషన్‌తో కలిసి స్థల పరిశీలన చేశారు. మండల పరిధిలోని కందనెల్లి శివారులో నూతనంగా పెట్రోల్ పంపును నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. ఇండియన్ ఆయిల్ కంపెనీ వారు నూతన పెట్రోల్ పంపును మంజూరు చేశారు. యాలాల మండలం ఖాంజాపూర్ గ్రామానికి చెందిన లాలప్పకు మంజూరైన పెట్రోల్ పంపు నిర్మాణానికి ఇండియన్ ఆయిల్ కంపెనీ వారి నుంచి వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించారు. ప్రతిపాదనలు అందుకున్న కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆయన వెం ట ఆర్ఐ రాజారెడ్డి, ఇన్‌చార్జి ఎంపీవో, కందనెల్లి పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కుమార్, రైతు లాలప్ప తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఎంపీలపై చర్యలు తీసుకోవాలి



వికారాబాద్‌లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి**

వికారాబాద్, డిసెంబర్ 21: దేశ పార్లమెంటులో చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతూ ఎంపీలను భయపెట్టే కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సదానంద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు పార్లమెంటులో కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరును తప్పుపడుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోదీని ఎదుర్కోలేక కుట్రపూరిత కార్యక్రమాలకు ఇండియా కూటమి పాల్పడుతుందని విమర్శించారు. పార్లమెంటులో ఎంపీలను భయభ్రాంతులకు గురి చేసేలా కొంతమంది వ్యక్తులతో కుట్రపూరితంగా వ్యవహరించి కలర్స్ స్ప్రే తదితర వాటిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. దేశ రెండో పౌరుడైన ఉపరాష్ట్రపతిని కించపరిచేలా వెకిలి చేష్టలు చేయడం సరైనది కాదన్నారు. మరోసారి ప్రధాని నరేంద్ర మోదీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు బసవలింగం పాల్గొన్నారు.

# వీబీఎస్‌వైకి అపూర్వ స్పందన

షాద్‌నగర్‌రూరల్, డిసెంబర్ 21: ఫరూఖ్‌నగర్ మండలంలోని బూర్గుల, ఎలికట్ట, బుచ్చిగూడ, దూసకల్ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను వివిధ శాఖల అధికారులు గురువారం నిర్వహించారు. దేశంలో ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు క్లుప్తంగా వివరించేందుకే ఈ సంకల్ప్ యాత్రను నిర్వహిస్తున్నామని నోడల్ అధికారులు తెలిపారు. పీఎం ఉజ్వల యోజన, పీఎం కిసాన్ పథకం, ఆయుష్మాన్ భారత్, సాయిల్ హెల్త్ కార్డు తదితర పథకాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. మండలంలోని బూర్గుల గ్రామంలో ఆధునిక పద్ధతిలో పంట సాగులను చేస్తే అధిక లాభాలను పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. డ్రోన్ల ద్వారా పంటలకు పిచికారీ ఎలా చేయాలో డ్రోన్లను ప్రదర్శించి క్లుప్తంగా వివరించారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే సహజ వ్యవసాయం చేస్తున్న రైతులతో చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులతో పాటు వివిధశాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐదు కేజీల గంజాయి పట్టివేత

ఆదిబట్ల, డిసెంబర్ 21: అక్రమంగా తరలిస్తున్న ఐదు కేజీల గంజాయిని గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన మహానంద మిస్రీ హైదరాబాద్‌లోని కోకాపేటలో నివాసం ఉంటున్నాడు. సోమంత్‌తో కలిసి గంజాయి సరఫరా చేస్తున్నాడు. ఒడిశాలోని మల్కాన్‌గిరి నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్నాడు. పక్కా సమాచారంతో మహేశ్వరం ఎస్వోటీ జోన్ బృందం దాడిచేసి అదుపులోకి తీసుకున్నది. 5.2 కేజీల గంజాయి, మొబైల్ ఫోన్‌ను, టూ వీలర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతడిని ఆదిబట్ల పోలీసులకు అప్పగించారు.